నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

ఆదివారం 19 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 19, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12



తొర్రూరు: నాంచారిమడూర్‌లో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు

# బీఆర్‌ఎస్ పాలనలోనే పండుగలా వ్యవసాయం

12

కరువు నేలను కోనసీమగా మార్చిన కేసీఆర్

ఇంటింటికీ అందిన సంక్షేమ పథకాలు

పాలకుర్తి నియోజకవర్గంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు

డబ్బుతో గెలుస్తామనే అహంకారంలో కాంగ్రెస్

ప్రజల కష్ట సుఖాల్లో తోడు నడిచిన నన్ను ఆశీర్వదించాలి

బీఆర్‌ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి



# సారీతో సరి!

తెలంగాణ అమరులకు కాంగ్రెస్ ఇచ్చిన విలువ ఇది!

6లో

## త్యాగాలను పూచికపుల్లలా తీసిపడేసిన హస్తం పార్టీ

యువత బలిదానాలపై నాటి కాంగ్రెస్ సర్కారుకు బాధ్యత లేదన్న చిదంబరం

ఇది దారుణ అవమానమంటూ అమరుల కుటుంబాల మండిపాటు

రాష్ట్రం ఇవ్వడంపై కాంగ్రెస్ మోసం వల్లే తమవాళ్లు బలిదానం చేసుకున్నారని ఆవేదన

ముమ్మాటికీ కాంగ్రెస్సే బాధ్యత వహించాలని స్పష్టం



'ఆత్మహత్య అనేది దురదృష్టకర ఘటన. ప్రజా ఉద్యమంలో కొందరు ప్రాణాలు కోల్పోయారు. అందుకు సారీ. కానీ ఆ ఆత్మహత్యలకు అప్పటి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించదు'

- ఈ నెల 16న హైదరాబాద్‌లో కాంగ్రెస్ ముఖ్య నేత చిదంబరం వ్యాఖ్యలు

.. ఇలా బాధ్యత మరిచి నాటి కేంద్ర మంత్రి, నేటి కాంగ్రెస్ నేత పీ చిదంబరం చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ అమరుల కుటుంబాలు మండిపడుతున్నాయి. తెలంగాణ ఆత్మ బలిదానాలకు కాంగ్రెస్ కారణం కాదా అని నిలదీస్తున్నాయి. ఆ పార్టీ తెలంగాణ ఇవ్వకుండా మోసం చేయడం వల్లే తమవాళ్లు ప్రాణాలు అర్పించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రం ఇస్తామని చెప్పి ప్రకటన వెనక్కి తీసుకోవడం వల్లే ఇంతమంది ఆత్మార్పణ చేస్కున్నారని, ఇందుకు కచ్చితంగా కాంగ్రెస్సే బాధ్యత వహించాలని తెగేసి చెబుతున్నాయి. తమవారి బలిదానాలకు విలువలేకుండా ఉత్త సారీతో సరిపెట్టిన కాంగ్రెస్‌కు పుట్టగతులు ఉండవని తిట్టిపోస్తున్నాయి.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

# కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి

- ఎన్నికల్లో వారికి సరైన గుణపాఠం చెప్పాలి
- కొండాయి, మల్యాలలో మోడల్ కాలనీ ఏర్పాటు చేస్తాం
- ములుగు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి
- ఏటూరునాగారంలో విస్తృత ప్రచారం

2లో



ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, పక్కన బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్

# ఓటు అడిగే హక్కు బీఆర్‌ఎస్‌కే ఉంది



కురవి: ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి, చిత్రంలో డోర్నకల్ అభ్యర్థి రెడ్యానాయక్, మాజీ ఎంపీ సీతారాంనాయక్

- కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు
- ఒక్కఓటు పోకుండా మీ ఆడబిడ్డ గౌరవాన్ని నిలబెట్టాలి
- రెడ్యానాయక్‌కు భారీ మెజార్టీ అందించాలి
- గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్
- సమైక్యపాలనలో కష్టాలను మర్చిపోవద్దు
- డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

12

# గ్యారెంటీలను నమ్మొద్దు



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి, చిత్రంలో అభివాదం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి శంకర్‌నాయక్

- కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో ఎందుకు అమలు చేస్తలేరు?
- ఆ పార్టీని నమ్మితే నట్టేట మునుగుతం..
- కాంగ్రెస్ పాలనలో జనం గోస పడ్డరు..
- బీఆర్‌ఎస్ పాలనలో ఇంటింటికీ సంక్షేమం
- ఎన్నికల ప్రచారంలో మంత్రి సత్యవతిరాథోడ్

12